VISALAANDHRA Phone No. 75301 ఉదయం ★★★ Regd No. H/VJ/47

విశాలాంధ్ర

సంపుటి 24 సంచిక 301 | విజయవాడ 9—2—75 ఆదివారం | 6 పేజీలు 25 పైసలు

File Copy
Dept. of Information & Public Relations, Govt. of A.P.
702137

విశాలాంధ్ర చందా వివరాలు

	ఏజెంటుద్వారా	పోస్టుద్వారా
వెలకు	రు. 7-50	రు. 8-10
3 నెలలకు	22-50	24-30
6 నెలకు	44-00	47-00
సంవత్సరమునకు	88-00	95-20

ఆదివారంతో సహా దినపత్రిక 25 పైసలు

అమెరికా అటార్నీ జనరల్‌గా లెవీ

వాషింగ్టన్, ఫిబ్రవరి 8

అమెరికా అటార్నీ జనరల్‌గా సత్యార్థి లెవీ నిన్న ప్రమాణ స్వీకారం చేశారు. అధ్యక్షులు గెరాల్డ్‌ఫోర్డు, ఉపాధ్యక్షులు రాక్‌ఫెల్లర్, మంత్రివర్గ సభ్యులు ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరయ్యారు

లెవీ గత ఆరునెలలుగా చికాగో విశ్వవిద్యాలయం అధ్యక్షులుగా పనిచేస్తున్నారు. ఆయన వయస్సు 61సంవత్సరాలు.

ఇవిలోకం

మన సంస్థలోని కుంభకోణాలు బయటపడకుండా వుండాలంటే ఈ సంస్థగూడా అగ్ని ప్రమాదానికి గురవ్వాల్సి వుంటుంది.

మెజారిటీ కోల్పోయిన బీహార్ ముఖ్యమంత్రి

రాష్ట్ర గవర్నర్‌కు, సి. పి. సి. అధ్యక్షునికి 150 మంది లెజిస్లేటర్ల లేఖ

పాట్నా, ఫిబ్రవరి 8

ముఖ్యమంత్రి అబ్దుల్ గఫూర్ మెజారిటీ కోల్పోయారని బీహార్ కాంగ్రెస్ లెజిస్లేటర్ పార్టీలో నమోదు నమోదు నేడు సి. పి. సి. అధ్యక్షులు కేదార్ శేసరికి, రాష్ట్ర గవర్నర్ భండారీకి తెలిపారు. శాసనసభ బడ్జెట్ సమావేశ కాలంలో ఆయన ప్రభుత్వానికి నాయకత్వం వహించే స్థితిలో వుండజాలరని కూడా వారు స్పష్టీకరించారు

బీహార్ శాసనసభ బడ్జెట్ సమావేశం ఈనెల 12వ ప్రారంభం కానున్నది.

ఈ విషయాన్ని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీకి, ఎఐసిసి అధ్యక్షులు శ్రీ దేవరాజ్, పార్టీ అధిష్ఠానవర్గానికి తెలపవలసిందిగా వారు కేదార్ శేసరికి కోరారు.

పార్టీ ప్రతిష్ఠను కాపాడాలన్నా, సంక్షోభాన్ని నివారించాలన్నా రాష్ట్రంలో నిజమైన నాయకత్వం నిర్మించడానికి తెలపవలసిందిగా వారు కేదార్ శేసరికి తెలిపారు.

"బీహార్ కాంగ్రెస్ లెజిస్లేటర్ పార్టీ ప్రధాన కార్యదర్శి నవలమంది మొన్న గుడుజారం గఫూర్ పై కొంగింకలడిన శ్రీ క్రిశాంత్ ఝా వేరు పై మేరకు శ్రీ కేదార్ శేసరికి లేఖ రాశారు.

ఒక లేఖ ప్రతిని గవర్నర్‌కు కూడా అందచేశారు.

రాష్ట్ర మాజీ మంత్రి శ్రీరామ్ జైపాల్ సింగ్ యాదవ్ ఇంట్లో నేడు సమావేశమైన కొంతమంది కాంగ్రెస్ లెజిస్లేటర్ పార్టీ సభ్యులు ఈ విధంగా లేఖ రాయడానికి తమకు అధికారం ఇచ్చారని శ్రీ శ్రీకాంత్ ఝా వెల్లడించారు.

ఈ సమావేశానికి 150 మంది కాంగ్రెస్ లెజిస్లేటర్లు హాజరయ్యారని, ముఖ్యమంత్రి అబ్దుల్ గఫూర్ పార్టీ నాయకత్వాన్ని కోల్పోయారన్న విషయాన్ని శ్రీ కేదార్ శేసరికి తెలియ చెప్పడానికి సమావేశం నిర్ణయించిందని శ్రీ శ్రీకాంత్ ఝా వెల్లడించారు.

శ్రీమతి గాంధీ నాయకత్వాన్ని పూర్తిగా విశ్వసిస్తున్నదని, అబ్దుల్ గఫూర్ పార్టీ కార్యక్రమాలను అమలుపరచడంలో పూర్తిగా విఫలమైనట్లు పార్టీ కార్యకర్తలు భావిస్తున్నారని లేఖలో తెలిపారు.

రాష్ట్రకాంగ్రెసులో సంక్షోభం

పాట్నా, ఫిబ్రవరి 8

బీహార్ కాంగ్రెసు లెజిస్లేటర్ పార్టీలో నాయకత్వం సమస్యపై సంక్షోభం మరింత తీవ్రతరమయింది.

ముఖ్యమంత్రికి మెజారిటీ వున్నదని అధికార కాంగ్రెసు వర్గాలు చెపుతుండగా, ఫిబ్రవరి 11 లోగా మెజారిటీ నిరూపించుకోవలసిందని పక్షంలో శాసనసభ బడ్జెట్ సమావేశాన్ని బహిష్కరిస్తామని అసమ్మతివర్గీయులు హెచ్చరించారు.

ముఖ్యమంత్రి శ్రీ గఫూర్‌కు వ్యతిరేకమైన ఇరిగేషన్ మంత్రి శ్రీ జగన్నాథ మిశ్రా, రవిన్యూమంత్రి శ్రీ కేదార్ పాండే వర్గాల అసంతృప్తులు మాజీ మంత్రి శ్రీ కర్పూర్ సింగ్ ఇంట్లో సమావేశమయి ముఖ్యమంత్రి తన బలాన్ని ఫిబ్రవరి 11 లోగా నిరూపించుకోవాలని కోరారు. అలాగాని పక్షంలో బడ్జెట్ సమావేశాన్ని కాయిదా వేయాలని ప్రధానమంత్రికి, కాంగ్రెసు అధ్యక్షునికి విజ్ఞప్తి చేశారు.

ఈ సమావేశానికి 100 మంది లెజిస్లేటర్లు హాజరయ్యారు. నిరోగ 22 మంది మాజీ మంత్రులు అన్నారు. అయితే జగన్నాథ మిశ్రా, కేదార్ పాండేల సమావేశంలో పాల్గొనలేదు.

లెజిస్లేటర్ పార్టీ కార్యదర్శి శ్రీ అబ్దుల్ గఫూర్ పునర్వ్యవస్థీకరించడం ఏకపక్షమైనది. దీనిని కూడా అంగీకరించమని అసమ్మతి వర్గీయులు పేర్కొన్నారు.

ఈరోజు ఉదయం ఢిల్లీ నుండి వచ్చిన సి.పి.సి. అధ్యక్షులు శ్రీ కేదార్ శేసరి కాంగ్రెసు శాసనసభ్యులు అధిష్ఠానవర్గానికి తెలిపిన అభిప్రాయాలను అధిష్ఠానవర్గానికి తెలిపి దాని ద్వారా తెలిపారు రాష్ట్రపార్టీ వ్యవహారాలు త్వరగా నిర్ణయం చేయాలని కోరారు.

కొత్తగా నియమించబడిన కాంగ్రెసు లెజిస్లేటర్ కార్యదర్శి రాజ్‌మండల్ మిశ్రా నూతన కార్యవర్గ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. పార్టీలో ఐక్యతను కాపాడాలని లెజిస్లేటర్లకు విజ్ఞప్తి చేశారు.

శ్రీ జగన్నాథ మిశ్రా ఈ రోజు గవర్నర్‌ను కలుసుకుని రాజకీయ పరిస్థితిపై తర్కించారు.

అసమ్మతి వర్గీయులు తిరిగి తమ సమావేశమవుతున్నారు.

మెజారిటీ వున్నదని శ్రీ గఫూర్ ప్రకటించకుండా వుండవలసిందని శ్రీ కేదార్ అన్నారు.

నలుగురితో షేక్ అబ్దుల్లా మంత్రివర్గం

జమ్మూ, ఫిబ్రవరి 8

జమ్మూ-కాశ్మీర్ ముఖ్యమంత్రిగా షేక్ అబ్దుల్లా అధికారం స్వీకరించినప్పుడు నలుగురితో మంత్రివర్గం ఏర్పాటు చేస్తారని అధికారయుతంగా తెలియవచ్చింది.

షేక్ అబ్దుల్లా డిప్యూటీ ప్రధాని మిర్జా అఫ్జల్ బేగ్, కాశ్మీర్ లోయకు, శ్రీ దేవీదాస్ ఠాకూర్ (హైకోర్టు జడ్జి) జమ్మూకు, శ్రీ సోనం నర్బూ లడాక్‌కు ప్రాతినిధ్యం వహిస్తారు

శ్రీ ఠాకూర్ కాకా బేగ్ నిన్న ఒకరోజంతా సమావేశమయ్యారు. ప్రస్తుతానికి మంత్రివర్గంలో కాంగ్రెస్ ప్రాతినిధ్యం వహించబోదు

తెలుగు సాంస్కృతిక సంవత్సరానికి ప్రారంభోత్సవం

హైదరాబాదు, ఫిబ్రవరి 8

రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి శ్రీ పి. పాంచాలరావు నేడు ఇక్కడ తెలుగు సాంస్కృతిక సంవత్సరానికి ప్రారంభోత్సవం చేశారు.

1975 ఏప్రిల్ 12 న ఉగాదినాడు ప్రారంభంకానున్న ప్రవంత తెలుగు మహాసభ సందర్భంగా ఈ సంవత్సరాన్ని తెలుగు సాంస్కృతిక సంవత్సరంగా పాటించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

తెలుగు సంస్కృతి సుస్థిర, అభివృద్ధిపై పరిశోధన జరపాలని ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి విజ్ఞప్తి చేశారు.

తెలుగు అభివృద్ధికి సమైక్యంగా దృఢ సంకల్పంతో పునరంకితం కావాలని అధ్యక్షత వహించిన రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ పి. రంగారెడ్డి విజ్ఞప్తి చేశారు. సభలో విద్యామంత్రి శ్రీ యం. వి. కృష్ణారావు కూడా ప్రసంగించారు.

ఆర్. టి. సి. సిబ్బంది డి. ఎ. హెచ్చింపు

రాష్ట్ర ప్రభుత్వోద్యోగులతో సమంగా

హైదరాబాదు, ఫిబ్రవరి 8

రాష్ట్ర ప్రభుత్వోద్యోగులతో సమానంగా ఆర్. టి. సి ఉద్యోగులకు 1975 జనవరి ఒకటి నుండి కరువుభత్యం చెల్లించడానికి ఆర్. టి. సి యాజమాన్యం అంగీకరించింది.

ఎ. పి. యస్. ఆర్. టి. సి. ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షులు డాక్టర్ రాజనాల గోపాల్, ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. ఎ. రంగారావు, కార్యదర్శి శ్రీ ఎ. రాములు నాయకత్వాన కన్న కలుసుకున్న ప్రతినిధి వర్గానికి ఎ. పి. యస్ ఆర్. టి. సి. జనరల్ మేనేజర్ ఈ విషయం తెలియజేశారు

వరంగల్ డివిజన్‌లో పెద్ద ఎత్తున జరిగిన అవినీతివ్యవహారాలు, నిబంధనల ప్రకారం పని అందోళనలో పాల్గొన్న కొత్తగూడెం, ఖమ్మం డిపోల డ్రైవర్లపై ఉత్తరవు ఉత్తర్వులను ఉపసంహరించాలని ప్రతినిధి వర్గం కోరింది. ఈ ఉత్తర్వులను రద్దు చేయడానికి యాజమాన్యం అంగీకరించింది

జయాన్ని సాధించిన వరంగల్ డివిజన్ వర్కర్స్‌ను ప్రధాన కార్యదర్శి శ్రీ రంగారావు ఒక ప్రకటనలో అభినందిస్తూ నిబంధన మేరకు పని ఉద్యమాన్ని విరమిస్తామని కోరారు

నేడే ధార్ మాస్కో పయనం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8

సోవియట్‌లో భారత రాయబారిగా పదవిని స్వీకరించడానికి శ్రీ డి. పి. ధార్ నేడు ఇక్కడి నుండి మాస్కో బయలుదేరనున్నారు.

సోవియట్‌లో రెండవసారి రాయబారి బాధ్యతలను స్వీకరిస్తున్న శ్రీ ధార్, ఉభయ దేశాల మధ్య స్నేహసంబంధాలను ఇంకా పటిష్టవంతం చేయడానికి ప్రయత్నిస్తానని అన్నారు.

నేడు అయన రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి, అధ్యక్షులు శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్, విదేశాంగ మంత్రి శ్రీ వై. బి. చవాన్ ఇంకా ఇతర కేంద్ర మంత్రులను కలుసుకున్నారు. శ్రీ ధార్‌కు న్యాయ శాఖ మంత్రి హోదాకూడా వుంటుంది. పదవీ బాధ్యతలలో తమ నియామక సమాచారం పనిచేస్తారు.

విద్యుత్ సప్లయిలో క్లిష్టపరిస్థితి

విజయవాడ, ఫిబ్రవరి 8

రాష్ట్రంలో విద్యుత్ పరిస్థితి వర్షాకాలం వచ్చే వరకూ క్లిష్టంగానే వుంటుందని రాష్ట్ర విద్యుత్‌బోర్డు చైర్మన్ శ్రీ ఎస్. శాస్త్రారావు నేడు ఇక్కడ అన్నారు.

విద్యుత్ కొరతపై ప్రస్తుత పరిస్థితులు అంతవరకు కొనసాగుతాయని అయన అన్నారు.

వచ్చే ఆరు నెలల్లో పూర్తి అయ్యేటట్టుగా పనులు జరుగుతున్నాయి. విజయవాడవద్ద నిర్మింపబడుతున్న థర్మల్ ప్రాజెక్టుకు నిర్మాణం పనులు ప్రారంభమయ్యాయి. కొత్తగూడెం, రామగుండంలో విద్యుత్‌బోర్డు తలపెట్టిన థర్మల్ ప్రాజెక్టుల పనులు వచ్చే నెలలో ప్రారంభమవుతాయని అయన అన్నారు.

విద్యుత్ దొంగతనాలు

విద్యుత్ దొంగతనాలను అరికట్టడానికి సమర్థవంతంగా పనిచేయడంలో సహకరిస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి బోర్డు ఇకపైనుండి రు 38 కోట్ల నెట్టింపును కోరుతుందని విద్యుత్ ఎంప్లాయీస్ యూనియన్ ఇచ్చిన మెమొరాండానికి సమాధానంగా అయన విజ్ఞప్తి చేశారు.

కీటక సంహారిణి "నల్ల దివం"

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8

ఎయ్యర్డ్వాతంతో రోగులు, ఇతర క్రిమికీటకాల పీడ వదిలించుకునే అవకాశం ఉంది.

నల్ల దివం (అల్ట్రావయొలెట్ యూ. వి. రైస్) యూస్తే కీటకాలు అకర్షించబడతాయి. అందు చేత దుష్ఫలితం 7 నుండి 38 మీటర్ల పరిధిలోగల కీటకాలను అకర్షించే పెట్టెలలోనికి వెళ్ళి అమెరికా సంస్థలు రూపొందించాయి

ఆహారం నిల్వచేసి, విషపూరితమైన మందులు అల్లడానికి వీల్లేని చోట ఇవి బాగా ఉపయోగపడతాయని శాస్త్రజ్ఞులు తెలిపారు

కృష్ణాజలాల వివాదం ముఖ్య మంత్రి హామీ

హైదరాబాదు, ఫిబ్రవరి 8

కృష్ణాజలాల వివాదంపై ట్రిబ్యునల్ అవార్డును సత్వరం ప్రకటించేందుకు తగిన తర్యలు తీసుకుంటామని నిన్న ఇక్కడి ప్రతినిధులకు ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు హామీ ఇచ్చినట్లు తెలుస్తుంది.

కృష్ణాజలాల వివాదం పరిష్కారం కాకుండా గోదావరి జలాల వివాదాన్ని చేపట్టడానికి ప్రభుత్వం అంగీకరించకూడదని ప్రతినిధులు చెప్పినట్లు తెలియవచ్చింది.

నూనె దిగుమతికోత

పారిస్ ఫిబ్రవరి 8

నూనె దిగుమతులను రోజుకు 2 లక్షల బారెల్స్ వరకు తగ్గించుకుని నిలాత ఇంధన వనరులు సృష్టించుకుంటామని అమెరికాతోసహా 18 పారిశ్రామిక దేశాలు ప్రకటన జారీచేశాయి.

ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆఫీసు భవనంలో అగ్ని ప్రమాదం

మచిలీపట్నం, ఫిబ్రవరి 7

కృష్ణా కలెక్టరేట్ సమీపంలో ఉన్నతమైన ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆఫీసు బిల్డింగ్‌లో నేడు అగ్ని ప్రమాదం సంభవించింది.

కొన్ని పాత్రికేయులు పూర్తిగా తగలబడిపోయినట్లు అధికారవర్గాలు తెలిపాయి. కొన్ని ముఖ్యమైన కాగితాలు మాత్రం తప్పించబడ్డాయి.

స్థానిక అగ్నిమాపకదళాలు వచ్చి మంటలను అదుపులో పెట్టాయి. అగ్నిప్రమాదానికి కారణం విద్యుత్‌షార్టు సర్క్యూట్ అని తెలియజేయబడింది.

ఆంధ్రప్రదేశ్ ప్రత్తిఉత్పత్తిదారుల సంఘ కార్యవర్గ సభ్యులు, ఆహ్వానితుల సమావేశం

13-2-75 శనివారం అసెంబ్లీముందు ప్రత్తి రైతులచే గొప్ప ప్రదర్శన

కేంద్రప్రభుత్వం నుండి వెలువడుతున్న విరిన్న ప్రకటనల దృష్ట్యా ప్రత్తిరైతుల ఇక్కట్ల పరిష్కారమునకై తీసుకొనదగు చర్యలగురించి చర్చించుకొని తగు నిర్ణయములు తీసుకొనుటకుగాను ది. 12-2-75 బుధవారం సాయంత్రం 4 గంటలకు హైదరాబాదు, న్యూ యంగ్‌మెన్స్. వి. క్వార్టర్సు హాస్టలు హాలునందు సంఘ కార్యవర్గ సభ్యులసమావేశం ఏర్పాటు చేయబడింది. పదవ సమావేశమునకు గౌ॥ కాసానసభ్యులు, కాసనమండలి సభ్యులు, పార్లమెంటు సభ్యులను ఆహ్వానించబడినది.

ప్రత్తి ఉత్పత్తిదారులకు విజ్ఞప్తి

గుత్తవ్యాపారస్తులు ప్రత్తి ధరలు తగ్గించి రైతాంగమును నిలువుదోపిడి చేయు అక్రమ విధానమునకు వ్యతిరేకముగా పోరాడి కేంద్ర, రాష్ట్రప్రభుత్వములపై వత్తిడితెచ్చి రైతుకు గిట్టుబాటగు కనీస ధర నిర్ణయించునట్లు చేయుటకుగాను ఆందోళనా పోరాటము జరుపుటకు ది 12-2-75 తేదీన హైదరాబాదులో ప్రదేశ్ ప్రత్తి ఉత్పత్తిదారుల సంఘ కార్యవర్గ సమావేశము జరిపి తగు కార్యక్రమము నిర్ణయించనున్నది. ఈ సందర్భంగా ది 13-2-75 న ఉదయం 9 గంటలకు అసెంబ్లీ వద్దకు ప్రత్తి ఉత్పత్తిదారుల ప్రతినిధులు రాష్ట్ర సంఘ నాయకత్వాన రాయబారం వెళ్ళుటకు నిర్ణయించబడినది ప్రదర్శనలో ప్రత్తి రైతులు పాల్గొనుటకు వీలుగా, టూరిస్టు బస్సులు ఏర్పాటు చేయబడినవి. హైదరాబాదులో చారిత్రక స్థలములు చూపబడును. రాను, పోను మామూలు బస్సు రు. 22/- లగ్జరీ బస్ రు. 27/- ఈ రాయబారములో ప్రత్తి ఉత్పత్తిదారుల ప్రతినిధులు ప్రతి గ్రామం నుండి పాల్గొని జయప్రదం చేయగోరుతున్నాం.

ఇట్లు,

కొత్తపేట, గుంటూరు-1. ఫోన్: 22719.

పొదిలె అప్పారావు, ప్రెసిడెంట్, ప్రదేశ్ ప్రత్తి ఉత్పత్తిదారుల సంఘం

లిస్బన్‌లో నాటో వ్యతిరేక ప్రదర్శన

లిస్బన్, ఫిబ్రవరి 8

పోర్చుగల్ రేవులో నాటో కూటమి, అమెరికా నౌకల తిష్టకు వ్యతిరేకంగా నిన్న ఇక్కడ 10,000 మంది నిషేధాజ్ఞలను ధిక్కరించి ప్రదర్శన జరిపారు

పోర్చుగల్ తీరంవద్ద విన్యాసాలకై నాటోనావికుల సహా 19 నౌకలు వచ్చిన సందర్భంగా ఈ ప్రదర్శన జరిపారు. ప్రదర్శన వల్ల నగరంలోని ట్రాఫిక్ మొత్తం బంద్ అయింది.

"నాటో తొలగిపో, జాతీయ స్వాతంత్ర్యం వర్ధిల్లాలి" "పెట్టుబడిదారీ విధానం దాలాలి - సామ్రాజ్యవాదం పోవాలి" అని రాసివున్న బ్యానర్లను చాటుతీసుకువెళ్తూ పెద్దపెట్టున నినాదాలిచ్చారు.

అమెరికా విమాన వాహకనౌక "సారగోజా" లంగరు వేసివున్న జాబర్ ప్రదేశ్ చౌకుసుండి ప్రదర్శన జరుగుతుంది. నిషేధాజ్ఞలను వారు ధిక్కరించినప్పటికీ పోలీసులు ఏమీచేయలేదు. వారక్ష్ వద్ద పైశ్యం వాతావరణం నిలవింది.

అమెరికా రాయబార కార్యాలయం ముట్టడి

ప్రదర్శకులలో అత్యధికులు లేవు కార్మికులు. వారంతా శస్త్రాస్త్రాలు ధరించి అమెరికన్ రాయబార కార్యాలయాన్ని చుట్టుముట్టి నినాదాలిచ్చారు. ముక్త కంఠంతో అంతర్జాతీయ గీతాన్ని ఆలాపించారు.

పోర్చుగల్ ప్రధాని జాపోగాన్‌క్లేవ్స్‌ను కలుసుకునేందుకు అమెరికా రాయబారి ఫ్రాంక్‌కార్లుసీ వెళ్తుండగా ప్రదర్శకులు చేతులూపి, పెద్దగా కేకలు పెట్టి, వెక్కిరించారు.

నిన్న పోర్చుగల్‌కు వచ్చిన నాటోనావికులను గురించి తాము తర్కించడం లేదని గాన్‌క్లేవ్స్ చెప్పారు. అయితే వారికి వ్యక్తిరేకంగా ఎలాంటి చర్యలు జరిగినప్పటికీ అవి దేశంలోని ప్రజాస్వామ్య శక్తులకే వినియోగ పడతాయన్నారు.

నాటో వ్యతిరేక విన్యాసాలు ప్రభుత్వంలోని కమ్యూనిస్టు, సోషలిస్టు పార్టీలు బహిష్కరించాయి. నాటోనౌకల విన్యాసాలు మామూలుగా జరిగేవనీ, వాటి నిర్వహణకి పొరాడబోమనే ఆతిథ్యమిస్తామనీ ఆయన చెప్పారు.

పోర్చుగల్ ఇంకా నాటో సభ్యదేశమే

75 కిలోల ధాన్యం బస్తా రు. 80

కృష్ణాజిల్లాకలెక్టరు అనుమతి

విజయవాడ, ఫిబ్రవరి 8

బహిరంగమార్కెట్టులో ముతకధాన్యం 75 కిలోల బస్తాను రు. 80 కి కొనవచ్చునని కృష్ణాజిల్లా కలెక్టరు నేడు ఆదేశమిచ్చారు ఈ ధరకు ధాన్యాన్ని మార్కెటుకు విడుదలచేయాలని కూడా రైతులకు విజ్ఞప్తి చేశారు

ఉత్పత్తిదారులకు సహేతుకమైన ధర లభించడంతోపాటు వినియోగదారులకు అందుబాటులో వుండే ధరకు పరిపోను ధాన్యం లభ్యం కావడానికి ఈ తర్యతీసుకున్నామని పత్రికా ప్రకటనలో అయన తెలియజేశారు.

ప్రభుత్వం నిర్ణయించిన ధర కన్నా ఈ ధర బస్తాకు రు 22 ఎక్కువైనప్పటికీ ధాన్యం ధర నిలకడగా వుండటానికి ఈ తర్య తోడ్పడగలదనే అభిప్రాయాన్ని అయన వ్యక్తం చేశారు.

తెండు లారీల ఎరువుల పట్టివేత

విజయవాడ, ఫిబ్రవరి 8

రు. 55 వేల విలువచేసే రెండు లారీల ఎరువులను విజయవాడ ఈ రాత్రంలో ఇక్కడికి సమీపంలో గల పెనుగుర్తిలో పట్టివేసింది.

ఈ సందర్భంగా ఒక లారీయజమానితో సహా ఐదుగురిని అరెస్టుచేశారు. ఇవి ఒరిస్సా నుండి పశ్చిమగోదావరిజిల్లాకు వెళ్ళుతున్నాయి.

గుత్తపెట్టుబడిదార్లపై ఆధారపడిన జె. పి. జయప్రదం కాలేదని సుందరయ్య

రాజమండ్రి, ఫిబ్రవరి 8

గుత్త పెట్టుబడిదార్లపైనా, ఆనందమ్, ఎం. ఎల్. డి వంటి పార్టీలపైన ఆయన ప్రకాశ్ ఆధారపడి ఉన్నారని మార్క్సిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య గత సాయంత్రం ఇక్కడ విలేకరులతో అన్నారు.

కేవలం విద్యార్థులపైనా మిత్రపక్షాలపైనా ఆధారపడిన జె. పి. ఆందోళన జయప్రదం కాలేదని చెప్పారు

భారత కమ్యూనిస్టుపార్టీ మార్క్సిస్టు పార్టీల విలీనం అవకాశాలు లేవనీ కనీసం రెండు పార్టీల మధ్య ఎన్నికలపొత్తుకూడా ఉండబోదని అయన అన్నారు

అధికారపార్టీతో భారతకమ్యూనిస్టుపార్టీ పొత్తు పెట్టుకున్నప్పటికీ అది ధరలను తగ్గించలేక పోయిందనీ, కూలన్యక్తులకు తీసుకొనలేకపోయిందనీ అన్నారు

అప్పుడప్పుడు ఒకటి రెండేళ్లు ఏకామం తప్పితే దేశం 1962 నుండి అత్యవసర పరిస్థితిలో ఉందన్నారు. ఈ స్థితిని ఎత్తివేసి పౌరుల ప్రజాతంత్ర హక్కులు రక్షించాలని శ్రీ సుందరయ్య చెప్పారు.

వర్జీనియా పొగాకు మొదటి గ్రేడ్ ధర 22 శాతం పెంపు

కంపెనీ యజమానుల అంగీకారం

హైదరాబాద్, ఫిబ్రవరి 8

వర్జీనియా పొగాకు మొదటి గ్రేడ్‌ను గత సంవత్సరంకన్నా 22శాతం ఎక్కువధరకు, తక్కువగ్రేడ్‌లపొగాకు ధర పెంచుదరా25శాతం తగ్గకుండా కొనుగోలు చేయడానికి పొగాకు కంపెనీల యజమానులు నిన్న ఇక్కడ అంగీకరించారు

పొగాకు ఉత్పత్తిదారుల, కంపెనీల ప్రతినిధుల సమావేశాన్ని వ్యవసాయశాఖ మంత్రి శ్రీ కె. దొడ్డాబాబు నిన్నఇక్కడ ఏర్పాటు చేశారు

అర్థిక మంత్రి శ్రీ పి. రంగారెడ్డి, మార్కెటింగ్ మంత్రి శ్రీ పి. మహేంద్ర నాథ్‌లుకూడా సమావేశానికి హాజరయ్యారు.

శ్రీ దొడ్డాబాబు అధ్యక్షతన జరిగిన ఈసమావేశానికి పొగాకుఉత్పత్తిదారుల తరపున శ్రీయుతులు వై. వి. కృష్ణారావు (ఎం. ఎల్. సి.) కె. రాగయ్య (యం. యల్. ఏ) శాసనసభ్యులు శ్రీ తిరి కంకరయ్య, శ్రీ డి. గోపాలకృష్ణ, కాకర్ల రంగారావు, టి. తిరపతిరెడ్డి, వి. వి. సుబ్బయ్య వెంకటేశ్వర రెడ్డి, సీతారామయ్య తదితరులు హాజరయ్యారు.

పొగాకు కంపెనీల తరపున శ్రీయుతులు శ్రీ అప్పయ్య (బి.యల్.టి డి)రామచంద్ర రావు (ఇండియన్ టొబాకో అసోసియేషన్) చేదోలు హనుమయ్య హాజరైనారు.

ఉత్పత్తి అవ్వటం పెరిగిన దృష్ట్యా గత సంవత్సరం ధరలకన్నా 50 శాతం ఎక్కువ ధర ఇవ్వాలని గ్రేడ్‌లను తగ్గించకూడదని ప్రతినిధులు కోరారు. కొనుగోలు ధరను పెంచితే ఎగుమతి ఆర్డర్లు పడిపోయే ప్రమాదం వున్నదని కాబట్టి ధరను పెంచడం సమంజసం కాదని కంపెనీల ప్రతినిధులు వాదించారు. గ్రేడ్‌లను తగ్గించి కొనడం జరగదని వారు హామీ ఇచ్చారు.

ఉదయం 8 గంటల పాటు పనిచేయాలనీ, సాయంత్రం 8 గంటల పాటు అర్థిక మంత్రితోకలసి సమస్యలు పరిష్కరించాలనీ నిర్ణయించారు.

మొదట గ్రేడ్ ధర 22 శాతం పెంచాలని, మిగతా గ్రేడ్‌ల ధరను 30 నుండి 50శాతం వరకు పెంచాలని వ్యవసాయ మంత్రి సూచించినట్లు తెలియ వచ్చింది

సుదీర్ఘ చర్చల అనంతరం ఈ నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది.

కర్నూల్‌గ్రేడ్-1 VI కరణ కిలోబుట్టకి రూ. 850/-, కర్నూల్ గ్రేడ్ 4 వి కరణ కిలోబుట్ట 18 రూ. 1125/-లకు కొనడానికి కంపెనీల ప్రతినిధులు సమ్మతించారు. మిగతా గ్రేడ్‌లకు 25 శాతం హెచ్చిస్తారుకి కంపెనీల ప్రతినిధులు 50 శాతం వరకు పెంచాలని ఉత్పత్తిదారుల ప్రతినిధులు ప్రతిపాదించారు. ఈ వివరణ సహేతుకమైన ధరకు కొనేటట్లు అంగీకారం కుదిరింది.

ఉత్తర జిల్లాలో కర్నూల్‌గ్రేడ్-1 VI కరణ రు. 30 తక్కువ (రు. 820) ఉండాలని కంపెనీల ప్రతినిధులు, పశ్చిమ గోదావరి జిల్లాలో కర్నూల్‌గ్రేడ్‌కు రు. 920 ఎక్కువ ఉండాలని ఉత్పత్తిదార్ల ప్రతినిధులు కోరారు. ఈ వివాదం మంత్రి నిర్ణయానికి వదిలి వేయబడింది.

కేంద్రప్రభుత్వం నిర్ణయించే ఎగుమతి రేటు పెరిగే వత్తిడిలో తమ ధరకు అనుగుణంగా రైతులకు రేటు ఎక్కువ ఇవ్వాలని వ్యవసాయమంత్రి సూచించగా ఈ అంశాన్ని పరిశీలిస్తామని కంపెనీల ప్రతినిధులు హామీ ఇచ్చినట్లు తెలియవచ్చింది.

నవలా చిత్రాలకు మరొక విజయం!
అందరూ "బాలాబాగుంది" అంటున్నారు!
సుభాషిణీ ఆర్ట్స్ వారు
పరివర్తన
నిర్మాత-దర్శకుడు కె. విశ్వేశ్వరరావు
కె. మోహనాంబరధరరావు
ఆంధ్ర రచయితల సభలకు విచ్చేసిన రచయితలకు మా అభినందనలు!
పూర్ణా పిక్చర్స్

తప్పక చూడండి!
శకుని పాచికా-
చిత్రగుప్తుని చిట్టా-
గురవయ్య గుట్టూ-
పట్టుకోవాలంటే
మాటల్కామరోజన్మ
ఎత్తావా! మీరు ప్రయత్నించి చూడండి!
పెద్దబ్బాయి పిక్చర్స్ వారి
పండంటి సంసారం
— ఆంధ్ర: శ్రీ సుమార్ప్పాటు పిక్చర్స్

అమెరికా తన ఆయుధ విధానాన్ని మార్చుకుంటే తీవ్ర పరిణామాలు

భారత విదేశాంగమంత్రి శ్రీ చావన్ హెచ్చరిక

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8

భారత ఉపఖండం పట్ల అమెరికా తన ఆయుధ విధానాన్ని మార్చుకొనే పక్షంలో ఆ ప్రాంతంలో తిరిగి ఉద్రిక్త పరిస్థితి నెలకొనడమే కాక, మామూలు పరిస్థితిక్రమానికి తీవ్ర ఆటంకాయంగా కూడా అది పరిణమిస్తుందని విదేశాంగ మంత్రి శ్రీ చావన్ హెచ్చరించారు.

అమెరికా విదేశాంగమంత్రి హెన్రీ కిసింగర్‌కు రాసిన లేఖలో అయన పై విధంగా హెచ్చరించినట్లు తెలుస్తున్నదని పి. టి. ఐ. విలేకరి వెల్లడించారు.

నిమ్లా ఒప్పందాన్ని అతిక్రమించి అమెరికా పైవిధి భారత్ హర్షించిందని శ్రీ చావన్ తన లేఖలో పేర్కొన్నారు.

అమెరికా తన ఆయుధ విధానాన్ని మార్చుకోవడమంటే అది అప్రతిష్ఠాకరమైన తన పాత విధానాన్ని తిరిగి చేపడడమే కాగలదని పాకిస్తాన్‌కు గనక అమెరికా ఆయుధ సరఫరా కొనసాగిస్తే భారత పార్లమెంటు, ప్రజలు అమెరికాను తీవ్రంగా నిరసించడం మానరని చావన్ స్పష్టీకరించారు.

మరింత పరిణతి చెందిన విధానాన్ని పైన ప్రతిపాదిత పై భారత్-అమెరికా సంబంధాలు పటిష్టతకు తోడ్పడతాయని భారతదేశం చేస్తున్న కృషికి కూడా అంతే తీవ్ర అంతరాయంగానే పరిణమిస్తుందని ఆయన తన లేఖలో హెచ్చరించారు.

ఇదే సమస్యపై అమెరికా విధానాన్ని నిరసిస్తూ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ, రక్షణ మంత్రి స్వరణ్‌సింగ్ ప్రభృతులు ప్రకటన జారీచేసిన విషయం పాఠకులకు తెలిసిందే.

అమెరికా బ్రిటన్‌లపై విమర్శ

డాకార్, ఫిబ్రవరి 8

అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, పశ్చిమ జర్మనీ ప్రభుత్వాలు అందజేస్తున్న సహాయ సంపత్తు మూలంగానే దక్షిణాఫ్రికా తన వర్ణ వివక్ష అణచివేత విధానాన్ని, కొనసాగించ గలుగుతున్నదని గత రాత్రి ఇక్కడ జరిగిన తృతీయ ప్రపంచదేశాల సమావేశంలో విమర్శించారు.

100 సభ్య దేశ ప్రతినిధులు హాజరైన ఆ సమావేశం, పై మేరకొక తీర్మానాన్ని ఆమోదించింది.

పై దేశాలు దక్షిణాఫ్రికాకు అర్థిక, సైనిక, తదితర సహాయాలు అందచేస్తున్నాయని తీర్మానం త

విశాలాంధ్ర

1975 ఫిబ్రవరి 9 ఆదివారం

బీహార్‌లో సాయుధ దుండగుల స్వైరవిహారం

బీహార్ కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ జగన్నాథ్ సర్కార్ యింటిపై పాట్నాలో సాయుధ దుండగులు దాడి జరిపి యింటిని ధ్వంసంచేశారు. కాపలావున్న పార్టీ కార్యకర్తను కాల్చి చంపడానికి ప్రయత్నించారు. తుపాకులతో సహా అన్ని మారణాయుధాలు ధరించి రాష్ట్ర రాజధాని నగరంలోనే పట్టపగలు ఇంత బీభత్సకాండను దుండగులు జరుపగల్గారంటే బీహారులో నేడు అరాచక శక్తులు ఎంత స్వైరవిహారం జరుపుతున్నవో విదితమౌతుంది.

శ్రీ జయప్రకాశ్ నారాయణ్ సంపూర్ణ విప్లవం పేరిట ప్రారంభించిన అరాచక ఉద్యమంలో ఆర్. ఎస్. ఎస్., ఆనంద్ మార్గ్‌వంటి అర్ధసైనిక, ఫాసిస్టుసంస్థలే కాక, సంఘ వ్యతిరేక శక్తులన్నీ సమీకరించబడ్డాయి. రాజకీయ ప్రత్యర్థుల పూరేగింపులు, సభలు భగ్నం చేయడానికి ఈ దుష్టశక్తులు చేయని అకార్యంలేదు. పూరేగింపులు, సభలపై బాంబుదాడులు కమ్యూనిస్టుపార్టీ, కాంగ్రెస్ కార్యాలయాలపై దాడులు విధ్వంసకాండ నిత్యకృత్యమయ్యాయి పలువురు కమ్యూనిస్టు నాయకులను యీ ఫాసిస్టు దుండగులు హత్యలుచేశారు. రైల్వే మంత్రి మిశ్రా హత్య ఈ ఫాసిస్టు చర్యలకు ఒక పరాకాష్ఠ.

జయప్రకాశ్ నారాయణ్ ప్రారంభించిన ఉద్యమం సామాన్య పౌరహక్కులను ఏనాడో ఉల్లంఘించింది ఇతర రాజకీయ పక్షాలకు అట్టి హక్కులను నిరాకరించుతూంది. కేవలంప్రత్యర్థులపై దౌర్జన్యకాండలనేగాక సాయుధదుండగీడు చర్యలనుకూడా విచ్చలవిడిగా సాగించుతూంది

తమ పౌరహక్కులను నిలబెట్టుకొనడంకోసం, తమఆత్మ రక్షణార్థం ఆయుధాలను చేపట్టవలసినపరిస్థితులను జయప్రకాశ్ నారాయణ్ ఉద్యమం బీహారులో సృష్టించుతూంది. ఒకరకంగా జయప్రకాశ్ నారాయణ్ అంతర్యుద్ధానికివన్నద్ధమవుతున్నట్లుగా దీనిని బట్టి స్పష్టమౌతూంది.

తమ యిళ్ళపై, తమ కార్యాలయాలపై దుండగులు సాయుధ దాడులు సాగించుతుంటే, కమ్యూనిస్టుపార్టీ చేతులు ముడుచుకొనే నిస్సహాయ స్థితిలో కూర్చోబోదు. ఇటి దుష్ట శక్తులను ఎదుకు దెబ్బ తీయడానికి పూనుకోవడం తథ్యం.

కేంద్ర ప్రభుత్వం, బీహారు ప్రభుత్వం సకాలంలో తగు చర్యలుతీసుకొని ఈదుష్టశక్తుల స్వైరవిహారాన్ని అరికట్టడం అవసరం ప్రజల తక్షణ సమస్యలను పరిష్కరించడానికి నిర్దిష్టచర్యలు తీసుకొనడంద్వారా అభివృద్ధినిరోధక శక్తులకు, అరాచకశక్తులకు ప్రజలలో తావులేకుండాచేయడం తక్షణకర్తవ్యం.అట్టిప్రజాహిత చర్యలు తీసుకోనంతవరకు ప్రజల అసంతృప్తిని వినియోగించుకొనడానికి విప్లవ ప్రతిఘాత శక్తులు ఎల్లప్పుడూ ప్రయత్నిస్తూనే ఉంటాయి. బీహారులోను, దేశమంతటా వామపక్ష ప్రజాతంత్ర శక్తులన్ని సమైక్యమై ఇట్టి విప్లవ ప్రతీఘాత శక్తులను ఓడించ వలసిన ఆవశ్యకతను ఈ సాయుధ దాడి మరోసారి గుర్తు చేస్తూంది.

విస్తృత పరిధిలో కమిషన్ విచారణ

హోంమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి వెల్లడి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7

నమక్తిపూర్ కాండ ప్రేలుడుపై మాథ్యూ కమిషన్ విచారణ సమగ్రంగానూ, విస్తృత పరిధిలోనూ వుండుందని కేంద్ర హోంమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు తెలియచేశారు.

పార్లమెంటరీ సంప్రతింపుల కమిటీ సమావేశంలో మాట్లాడుతూ యీ సమస్యపై విరిద సంస్థలు జరుపుతున్న దర్యాప్తులకు కమిషన్ అడ్డంకి కాలేదని తెలిపారు

విచారణ కమిషన్ తప్పుంకింద ఏర్పాటు చేసిన మాథ్యూ కమిషన్ లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు అవసరమైన అధికారాలు యివ్వడం జరుగుతుంది

ఏ.బి.ఎ. విచారణ యీదాయుధసంపదకు కాయ్యలైన వ్యక్తులను గుర్తించేందుకు జరిపించబడుతుంది పైద్యవిచారణ విచారణ సంఘం పైద్యసహాయంలోసంపై నేవిచారణ జరుపుతుంది

నిందితులను గుర్తించడంలో ఏ.బి.ఎ. సమర్థవంతం కాగలదనే ఆశాభావాన్ని శ్రీ బ్రహ్మానందరెడ్డి వ్యక్తంచేశారు. రాజకీయంగా లాభపడేందుకు కొన్ని వర్గాలు ప్రయత్న తర్కంలో అన్ని రకాల దుడుగుడ్డేలు అంటగట్టేందుకు ప్రయత్నించడం విచారకరమన్నారు

విచారార్హమైన పుకార్లను వ్యాపింపచేయడం దురదృష్టకరమన్నారు. మొత్తం వాస్తవాన్ని వెలుగులోకి తెచ్చేందుకు ప్రస్తుత కమిషన్‌ను నియమించడం జరుగుతుందని తెలిపారు.

ఏ.బి.ఎ దర్యాప్తుకు కుని గడువు పెట్టడం సాధ్యం కాదని. అలాగే విచారణ ఎప్పుడు ప్రకటించడం మంచిది కాదని శ్రీ రెడ్డి అన్నారు. వైద్య నిపుణుల తమ దర్యాప్తు నివేదికను యీ నెల ఆఖరులోగా అందచేయగలరని ఆశిస్తున్నట్లు హోంమంత్రి అన్నారు.

జనవరి 30 న దేశమంతటా అమరవీరులకు శ్రద్ధాంజలి పాటిస్తున్న రోజు. ప్రత్యేకంగా ఇటువంటి ముఖ్యమైన రోజున భూస్వాముల ప్రోత్సాహంతో పేద హరిజన మహిళలపై పోలీసు ఇంతటి దారుణ కృత్యానికి పాల్పడడం చట్టానికి, న్యాయానికి, సమానత్వానికి విరుద్ధమైంది.

కనుక ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని బాధితులను విచారించి హరిజన మహిళలపై జరిపిన అత్యాచారాలకు పాల్పడిన సబ్ ఇన్‌స్పెక్టర్, సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌పై తగిన తీసుకోవాలని కోరుతున్నాం.

ఇకముందు ఇల్లాంటి అత్యాచారాలు జరగకుండా చూడాలని, పేదహరిజన మహిళలపై జరిగిన తప్పుడు కేసులను ఉపసంహరించాలని కోరుతున్నాం.

పిటిషన్‌పై హరిజన మహిళలు సుబ్బమ్మ (60 సం.) గంజి ముత్తమ్మ (50 సం.) తప్పిడి సుశీల (50 సం.) అంతోటి అరిసమ్మ (40 సం.) అంతోటి పుల్లమ్మ (25 సం.) నల్ల కన్నమ్మ (25సం.) బోరబాబు ఆరోగ్యం (15 సం.) అంతోటి సంతోషి (16 సం.) సంతకాలు చేశారు

పిటిషన్ కాపీలు జిల్లా కలెక్టర్, పరకాల పోలీస్ డివ్యూటి ఇన్‌స్పెక్టర్ జనరల్, హైదరాబాద్ పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్‌కు, ముఖ్యమంత్రికి, స్పీకర్‌కు, కాసనసభ ప్రతిపక్ష ఉప నాయకులు శ్రీ మహమ్మద్ రజబ్‌అలికి, కాసనసభ పి.డి.ఎస్. నాయకులు శ్రీ ఎస్. శ్రీనివాసులురెడ్డికి కాసనసభ పి.డి. నాయకులు శ్రీ ఎ. శ్రీరాములుకి, పార్లమెంటు కమ్యూనిస్టు పక్ష నాయకులు శ్రీ భూపేష్ గుప్తాకు, ప్రధాన మంత్రికి, రాష్ట్రపతికి పంపాడు.

వైద్య పరీక్షకోసం హాస్పిటల్‌కు వచ్చిన హరిజన స్త్రీలు

బిమ్మం రూరల్ పోలీస్ స్టేషన్ అధికార దురాగతంపై దర్యాప్తు

యస్. పి. కి ఘువాధపాలెం హరిజన స్త్రీల అభ్యర్థన

ఖమ్మం, ఫిబ్రవరి 8

ఖమ్మంజిల్లాబూకారుమాదాపాలెం గ్రామానికి చెందిన హరిజన మహిళలను జనవరి 29 వ తేదీన ఖమ్మం రూరల్ పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు అరెస్టుచేసి చిత్రహింసలకు గురిచేయడంపై ఆ హరిజన మహిళలు ఈ విషయమై దర్యాప్తు జరిపి, దుండగుల దాష్టీకాలకు పోలీసు అధికారులపై తగ్గిన తీసుకోవాలని కోరుతూ పోలీసు సూపరింటెండెంటుకు పంపిన పిటిషన్‌లో కోరారు.

ఆ పిటిషన్ ఇంకా ఇలావుంది :

మమ్మల్ని అరెస్టుచేసి చిత్రహింసలకు గురిచేసిన తరువాత 31 వ తేదీన కొడుకు తీసుకొని వెళ్ళబోయే ముందు పోలీసులు కొట్టిన దెబ్బలను గురించి మేజిస్ట్రేట్‌కు చెప్పవద్దని, అలా చెప్పితే మరలా తిరిగి పోలీసు స్టేషన్‌కు తీసుకొచ్చాక కొడతామని సబ్‌ఇన్‌స్పెక్టర్, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బెదిరించారు.

అయితే మాకు తగిలిన దెబ్బలను మేజిస్ట్రేట్‌కు మేము చూపించడం జరిగింది.

ఆ తరువాత కోర్టుద్వారా మమ్మల్ని ప్రభుత్వ హాస్పిటల్‌కు పంపించడం జరగ్గా హాస్పిటల్ అధికారులు మాకు తగిలిన దెబ్బలను రికార్డు చేయడం జరిగింది.

జనవరి 30 వ దేశమంతటా అమరవీరులకు శ్రద్ధాంజలి పాటిస్తున్న రోజు. ప్రత్యేకంగా ఇటువంటి ముఖ్యమైన రోజున భూస్వాముల ప్రోత్సాహంతో పేద హరిజన మహిళలపై పోలీసు ఇంతటి దారుణ కృత్యానికి పాల్పడడం చట్టానికి, న్యాయానికి, సమానత్వానికి విరుద్ధమైంది.

కనుక ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని జాస్తవాన్ని విచారించి హరిజన మహిళలపై చట్టవిరుద్ధమైన అత్యాచారాలను పాల్పడిన సబ్ ఇన్‌స్పెక్టర్, సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌పై తగ్గిన తీసుకోవాలని కోరుతున్నాం.

ఈ సంఘటన జరిగినప్పుడు కాంగ్రెసు కాసనమండలి సభ్యులు ఎ. వెంకటేశ్వర్లు మరొక కాసనమండలి సభ్యులుకూడ వున్నారని తెలిపారు.

ఈ సంఘటన గురించి వివరించడానికి సమాచారం ఇంకా అందలేదని 18 వ తేదీ వరకు సమయం యివ్వవలసిందిగాదేవాదాయశాఖ మంత్రి శ్రీ హాని సూర్యనారాయణరావు సభాధ్యక్షునికి విజ్ఞప్తి చేశారు

శ్రీయుతులు డి.యస్.పి.రెడ్డి, పి.వి. రామారావారి యితర సభ్యులు అభిప్రాయం అర్థం చేసుకున్నాను ఈ విషయమై ఒకటి, రెండు రోజులలో రూలింగ్ యిస్తామని సభాధ్యక్షులు శ్రీ నిజ్జి వెంకట సుబ్బయ్య ప్రకటించారు.

హోమీకి విరుద్ధంగా శ్రీ షింథే ప్రకటన

ప్రత్తి ఉత్పత్తిదార్ల సంఘ అధ్యక్షుని ఖండన

హైదరాబాద్, ఫిబ్రవరి 7

గుంటూరులో నిండించిన పొగుగుపింజ ప్రత్తిని ప్రత్తి కార్పొరేషన్ కొనుగోలుచేసే సమస్యే లేదని కేంద్ర వ్యవసాయమంత్రి శ్రీ షింథే యీ నెల 6 వ హైదరాబాద్‌లో చేసిన ప్రకటన తనకు ఆశ్చర్యం కలిగించిందనిఆంధ్రప్రదేశ్ ప్రత్తిఉత్పత్తిదార్ల సంఘ అధ్యక్షుడు శ్రీ పొదిలి అప్పారావు నేడొక పత్రికాప్రకటనలో తెలిపారు.

అంతకుముందు రెండురోజుల క్రితమే దిల్లీలోజరిగిన ప్రత్తి ఉత్పత్తిదార్ల సమావేశంలో మంత్రి యిచ్చిన నిర్దిష్టమైన హామీకి అయన ప్రకటన పూర్తి విరుద్ధంగా వుందని శ్రీ అప్పారావు ఖండించారు.

ప్రభుత్వ పైఖరి రాతకతేళంలోని, ప్రత్యేకించి ఆంధ్రప్రదేశ్‌లోని ప్రత్తి ఉత్పత్తిదారుల సమస్యలపట్ల కింతవరకే దిగజారి, గాయపరచేదిగా వుందని, అపోసిషన్ కోరినవిధంగా న్యాయమైన ధరలను గ్యారంటీ చేసేందుకు వీలుగా తగిన విధంతో ప్రత్తి కార్పొరేషన్ మార్కెట్‌లో ప్రవేశించాల్సిన తక్షణ అవసరాన్ని ప్రభుత్వం గుర్తించకపోవడమే అయన పేర్కొన్నారు.

అందువల్ల వెంటనే అన్ని రకాల ప్రత్తి న్యాయమైన ధరలకు పెద్ద ఎత్తున కొనుగోలు చేసేందుకు నిర్దిష్టమైన తక్షణ చర్యలు తీసుకునేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ప్రత్తి ఉత్పత్తిదారులు, వారి న్యాయమైన ప్రతిపాదనలు కొట్టివేసినట్లు భావించడానికి తగిన కారణాలు తప్పకుండా తగిలేవేనని అయనకోరారు

హైదరాబాద్‌లో న్యూ ఎం. ఎల్. ఎ. క్వార్టర్లు అవరణలో ఈ నెల 12 వ తేదీ సాయంత్రం 4 గంటలకు జరిగే రాష్ట్ర ప్రత్తి ఉత్పత్తిదారుల సంఘ కార్యవర్గ సమావేశానికి తప్పక హాజరు కావలసిందిగా తన ప్రకటనలో విజ్ఞప్తిచేశారు.

శాసన మండలిలో హక్కుల తీర్మానం

టి.టి.డి. ట్రాన్స్‌పోర్టు జనరల్ మేనేజర్ ప్రవర్తనపై

హైదరాబాదు, ఫిబ్రవరి 7

తిరుమల తిరుపతి దేవస్థానం ట్రాన్స్‌పోర్టు జనరల్ మేనేజర్ ప్రవర్తనపై వేడి కాసనమండలిలో పీఠాధిపతి దెయిమ్రాక్టర్ బ్రదర్ నాయకులు శ్రీ ఎం. వి. రామారావారి సభాహక్కుల తీర్మానాన్ని ప్రతిపాదించారు.

దేవాదాయ, ధర్మాదాయశాఖకు సంబంధించిన అంతరాల కమిటీ తిరుపతి దేవస్థానం ట్రాన్స్‌పోర్టు వర్క్‌షాపును సందర్శించిన సందర్భంగా సభ్యులపట్ల అయన అనుచితంగా, అవమానకరంగా ప్రవర్తించినట్లు శ్రీ రామారావారి సభలో తెలియజేశారు.

జనరల్‌మేనేజర్ శ్రీ యస్. మధాకర్ ప్రవర్తనను నిరసిస్తూ ప్రభుత్వం వెంటనే అతనిపై తగిన తర్వ తీసుకోవలసిందిగా అంతరాల కమిటీ ఒక తీర్మానాన్ని కూడ చేసినట్లు చెప్పారు.

ఈ సంఘటన జరిగినప్పుడు కాంగ్రెసు కాసనమండలి సభ్యులు ఎ. వెంకటేశ్వర్లు మరొక కాసనమండలి సభ్యులుకూడ వున్నారని తెలిపారు.

ఈ సంఘటన గురించి వివరించడానికి సమాచారం ఇంకా అందలేదని 18 వ తేదీ వరకు సమయం యివ్వవలసిందిగాదేవాదాయశాఖ మంత్రి శ్రీ హాని సూర్యనారాయణరావు సభాధ్యక్షునికి విజ్ఞప్తి చేశారు

శ్రీయుతులు డి.యస్.పి.రెడ్డి, పి.వి. రామారావారి యితర సభ్యులు అభిప్రాయం అర్థం చేసుకున్నాను ఈ విషయమై ఒకటి, రెండు రోజులలో రూలింగ్ యిస్తామని సభాధ్యక్షులు శ్రీ నిజ్జి వెంకట సుబ్బయ్య ప్రకటించారు.

కాశ్మీరుపై రౌండ్ టేబుల్ సమావేశం

అవామీ యాక్షన్ కమిటీ డిమాండ్

శ్రీనగర్, ఫిబ్రవరి 7

కాశ్మీర్ సమస్యపై శాశ్వత పరిష్కార సాధనకు భారత, పాకిస్తాన్, కాశ్మీర్ నాయకుల రౌండ్‌టేబుల్ సమావేశాన్ని ఏర్పాటు చేయాలని అవామియాక్షన్ కమిటీ డిమాండ్ చేసింది

షేక్ అబ్దుల్లా, కేంద్రంల మధ్య జరిగిన ఒప్పందాన్ని రద్దుచేయాలని యాక్షన్ కమిటీ కార్యవర్గం కోరింది ఈ ఒప్పందం విశ్వాస పరిష్కారానికి దోహదం చేయదని కాశ్మీరులో పేర్కొంది.

జనసంఘం గూండాయిజం

వరంగల్, ఫిబ్రవరి 8

వరంగల్‌జిల్లా, పర్కాల తాలూకాలోని దిన్నకోటేపాక, కొప్పుల, కొత్తపల్లి, కొనరావుపేట గ్రామాలలో గత మూడు రోజులుగా మాసాలమండి జనసంఘం పేర తలారుజీ అవుతున్న కొప్పుల గ్రామ విశ్వనాథ శ్రీ గోని నారాయణరెడ్డి అయా గ్రామాల రైతులపొలాలు కూడగట్టి కమ్యూనిస్టు కార్యకర్తలపైన దాడులు జరుపుతూ తెంగాలు పీకివేసే కార్యక్రమం చేపట్టాడు.

కొప్పుల గ్రామంలో డాక్టర్ పాండురావు యింటిపై దాడిచేసి నివారించవచ్చిన శ్రీ అలువాల కొమరయ్యను, అతడి కుమారులతో పొడిచారు.

ఈ సంఘటనను ఖండిస్తూ పోలీసులకు తెలియచేయడం జరుగుతున్నది.

కార్పొరేషన్‌ఛైర్మన్ అధికారాలు

శాసనసభలో అనధికార తీర్మానం

హైదరాబాద్ ఫిబ్రవరి 7

రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన వివిధ కార్పొరేషన్ చైర్మన్‌లకు అగు అధికారాలు వుండాలని వారి డైరెక్టర్ల బోర్డులో అనధికారులకు ఎక్కువ ప్రాతినిధ్యం వుండాలని నేడు శాసనసభలో ప్రోగ్రెసివ్ డెమోక్రాటిక్ పక్ష నాయకులు శ్రీ పి. హెచ్. వికటరావు నాయుడు కోరారు.

ఇందుకు సంబంధించిన అనధికార తీర్మానంపై తర్కము ప్రారంభిస్తూ దాదాపు 22 కార్పొరేషన్‌లు పనిచేస్తున్నాయని, వీటి చైర్మన్‌లకు పదవి ప్రెసిడెంట్ కన్న అధికారాలు కూడ లేకపోవడం విచారకరమని శ్రీ నాయుడు అన్నారు.

ఈ కార్పొరేషన్‌లకు మేనేజింగ్ డైరెక్టర్లుగా వున్న ఐ.ఎ.యస్.అధికారులకు సర్వాధికారాలాయిచ్చి, చైర్మన్‌లను కేవలం నామ మాత్రమైన వ్యక్తులుగా చూడడం సబబు కాదన్నారు

శ్రీ పి శ్రీరామమూర్తి (ఎ.పి.పి.డి) మాట్లాడుతూ, చైర్మన్‌లు కేవలం నిదుల యోగమైన వ్యక్తులుగా చూడరాదని, ప్రజా అవసరాలను తీర్చే వ్యక్తులుగా పనిచేసేందుకు వీరికి తగినఅధికారాలు యివ్వాలని అన్నారు.

శ్రీ జనార్దనరెడ్డి (సి. డి. యస్.) తర్కంలో పాల్గొంటూ కాసు కార్పొరేషన్‌లు ఏర్పాటుకే వ్యతిరేకమన్నారు. ఒకరిపైన మరొకరుతనిఖీ చిట్టుకూడా సిద్ధపరిచి, ఇప్పుడు దాన్నే కొనసాగిస్తున్నారని అన్నారు.

ఈ కార్పొరేషన్‌లలో మంత్రులు చెప్పినమాట వినేవారు లేకపోయారని, అంతా మేనేజింగ్ డైరెక్టర్‌ల ఆధిపత్యమేకనుక నడుస్తుందన్నారు.

ఇంకా శ్రీమతి ఈశ్వరీబాయి, శ్రీ పి. వి. కె రావుకూడ తర్కంలో పాల్గొన్నారు.

"మరియమ్మ తిరణాలు"

విజయవాడ, ఫిబ్రవరి 7

"మరియమ్మ తిరణాల"గా పేరుపొందిన పెనుగంచి మేరీ ఎగ్జిహంపున్న గుణదల కొండపై యీనెల ఫిబ్రవరి 10, 11 తేదీలలో ఉత్సవం జరగనున్నది.

ఈ ఉత్సవం జరగడం యిది 50 సంవత్సరాలు. 1925లో మేరీ విగ్రహాన్ని కొండపైన ఏర్పాటుచేశారు 1963 లో కొండపైన ఒక పెద్ద శిలువను స్థాపించారు. అయోధ్య, పిర్యాల, మారిస్‌పేట్లా ఎతిక్యూ స్కూలు తదితర విద్యా సంస్థలను విశ్వ హిందూపరిషత్ కార్యకర్త వల్లన్న ఆధ్వర్యంలో యీ తిరణాలు జరగనున్నవి

శ్రీలంకలో ఉపఎన్నిక

కొలంబో, ఫిబ్రవరి 7

కలుగువంతురాయ్ పార్లమెంటు నియోజకవర్గానికి జరిగిన ఉపఎన్నికలో తమిళ యునైటెడ్ ఫ్రంట్ అభ్యర్థి చెల్వనాయగం గెలుపొందాడు.

పాలక బహుజనపక్షపు తరపున శ్రీలంక కమ్యూనిస్టు అభ్యర్థి, మరో ఇండిపెండెంట్ అభ్యర్థి ఈ నియోజకవర్గానికి పోటీచేశారు.

10 ప్రతిపక్షాల సంయుక్త పదస్సు

పశ్చిమబెంగాల్‌లో ఈనెల 26న

కలకత్తా, ఫిబ్రవరి 7

"పౌర హక్కులపునరుద్ధరణ, స్వేచ్ఛగా ఎన్నికలు" డిమాండ్ చేస్తూ ఈ నెల 26 న ఇక్కడ జరగబోయే సంయుక్త పదస్సులో ప్రజలందరూ పాల్గొనాలని పశ్చిమబెంగాల్‌కు చెందిన 10 ప్రతిపక్షాల నేతలు ప్రకటనలో కోరారు

వీరిలో మార్క్సిస్టుపార్టీ, సిండికేట్, జనసంఘ్, ఆర్. ఎస్. పి, ఫార్వర్డ్‌బ్లాక్, పార్టీలు వున్నాయి



పుస్తకప్రదర్శనను ప్రారంభిస్తున్న శ్రీమతి భానుమతి

భవిష్యత్‌పై ఆశగొల్పే రచనలు

ఆంధ్ర రచయితల సప్తమ మహాసభలు ప్రారంభిస్తూ శ్రీ బెజవాడగోపాలరెడ్డివిజ్ఞప్తి

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, ఫిబ్రవరి 7

సమాజంలో నేడున్న సమస్యలను ప్రతిబింబిస్తూ యువతరానికి భవిష్యత్‌పై ఆశ గొల్పేలా మానవత హృదయంతో రచనలు చేయాలని ఆంధ్ర రచయితల సప్తమ మహాసభను ప్రారంభిస్తూ ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ అధ్యక్షులు డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి నేడిక్కడ విజ్ఞప్తిచేశారు.

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి ఆధ్వర్యాన మూడు రోజులపాటు జరిగే రచయితల సప్తమ మహాసభలు రైస్ మిల్లర్స్ అసోసియేషన్ హాలులో నేడు ప్రారంభమయ్యాయి.

"నేటి సమాజంలో కులతత్వం, అంధవిశ్వాసం, అవిద్య, అనారోగ్యం, మూఢనమ్మకాలు చాల ఎక్కువగా వున్నాయి. వీటిని తొలగించటానికి కృషి జరగాలి. వీటిని తెలియజేయాలి అయితే జాగ్రత్త, నైపుణ్యాలను కల్గించకూడదు. మనకు ఉజ్వల భవిష్యత్తు వున్నదని యువతరంలో ఆశ కల్గించాలి

వర్తమానాన్ని ద్వేషించకూడదు. ప్రజల సహజాభివ్యక్తియను చేపట్టాలి. పాండిత్యాని కన్నా మానవతకు ప్రాధాన్యతయిస్తూ రచనలు చేయండి అని అయన రచయితలను కోరారు.

కర్నూలు కాసనసభ స్పీకర్ శ్రీమతి కె యస్. జాగరత్నమ్మ అధ్యక్షత వహించారు. "జీవన వ్యయం రోజురోజుకు పెరుగుతున్నందున గృహిణులు యిబ్బందిపడ్డున్నారు. పేదలైన మహిళలు మరింత బాధలకు గురవుతున్నారు. గ్రామీణ ప్రాంతాలలోని స్త్రీలు విద్య నేర్చుకొనలేదు. మూఢనమ్మకాలతో, కట్నాలతో, పురాతన సాంప్రదాయాల వలయంనుండి బయట పడలేదు. రచయితలు యీ అంశాలను కథావస్తువులుగా స్వీకరించాలి" అని అమె విజ్ఞప్తిచేశారు.

కుమారి జానిరెడ్డి సీతాదేవి నివేదిక సమర్పించారు. తమకు వరకాలమైన వెనకబడి వుండే లక్షణాన్ని అంకాపూర్తిగా విడిచి పెట్టలేని స్థితిలో వున్న స్త్రీకి అడుగడుగున పోటీ అంతరాయాలే యీ ప్రసంగంలో ముందుకువచ్చే అవకాశాలు చాల తక్కువ అటువంటి స్త్రీలోకానికి చేయూతనివ్వటం యీ సంస్థ ముఖ్య ధ్యేయాలలో ఒకటని అమె పేర్కొన్నారు.

ఆహ్వాన సంఘాధ్యక్షురాలు శ్రీమతి కొత్తపల్లి వెంకటలక్ష్మమ్మ ప్రతినిధులను ఆహ్వానిస్తూ రాజకీయ, పోలీసుకి పొంచివుండే సంకర్షణ పూరితమైన యీ వాతావరణంలో స్త్రీలు సతమత మవుతున్నారని రచయితలు పాఠకులోకానికి కనువిప్పు కల్గించేలా రచనలు చేయాలని అమె కోరారు. స్త్రీలు ఇంతగా ముందుకువచ్చి రచనలు చేయటం హర్షణీయమని ఆహ్వాన సంఘ కార్యదర్శి శ్రీమతి జానిరెడ్డి కార్యక్రమం తమ నివేదికలో పేర్కొన్నారు.

శ్రీమతి భానుమతి రామకృష్ణ పుస్తక ప్రదర్శనను ప్రారంభించారు అసంఖ్యాకంగా వచ్చిన మహిళా ప్రేక్షకులు కొర్కెపై ఒకపాట పాడారు. సినీనటి శ్రీమతి జమున కూడ ప్రసంగించారు

శ్రీ దేవులపల్లి రామానుజరావు సభకు సంతకరించారు. శ్రీమతి ఉజలకూడ అక్కి కాంతమ్మ వందన సమర్పణ చేశారు.

పరానంతరం శ్రీమతి తుర్లపాటి కృష్ణకుమారి, కుమారి తుర్లపాటి జ్యోతిల నాట్య ప్రదర్శన జరిగింది.

"సిండికేట్‌తో ఎన్నికల పొత్తుకు అవకాశాలేవు"

తరుణాదిత్య వెల్లడి

మద్రాసు, ఫిబ్రవరి 8

సిండికేట్‌తో డి.ఎం.కె ఎన్నికల పొత్తు కుదుర్చుకునే అవకాశాలేవని తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి నే దిక్కడ యు.ఎన్.ఐ. విలేకరికి ఇచ్చిన ఇంటర్వ్యూలో స్పష్టీకరించారు.

తమ ముఖ్యమంత్రి పదవికి కర్పు ఆరేళ్లు నిండిన సందర్భంగా అయన నేడు ఇంటర్వ్యూ ఇచ్చారు.

డి.ఎం.కె ఎ డి.ఎం.కె లు విలీనం కోసం డి ఎం కె కు చెందిన కొంతమంది ప్రముఖులు కృషి చేస్తున్నారా అన్న ప్రశ్నకు సమాధానంగా లేదని సమాధానమిచ్చారు.

మధ్యంతర ఎన్నికలకు తమ పార్టీ సిద్ధంగా వున్నదన్నారు.

డి.ఎం.కె, సిండికేట్‌లు ఇప్పటికే రహస్యంగా పొత్తు పెట్టుకున్నాయని, ఎ.డి.ఎం.కె కమ్యూనిస్టుపార్టీలు చేస్తున్న వాదనలను అయన తోసిపుచ్చారు.

కాశ్మీరుకు ప్రత్యేక అధికారాలు ఇవ్వడం వల్లనే ఇతర రాష్ట్రాలకు వాటిని ఇవ్వవలసి వుంటుందని శ్రీ కరుణానిధి అన్నారు.

పెరూలో ప్రశాంతి

లిమా, ఫిబ్రవరి 7

రెండు రోజులపాటు జరాతకం బాంబుల దహనాలతో అల్లకల్లోలమైన పెరూ రాజధాని లిమా నిన్న ప్రశాంతంగా ఉంది.

రెండు రోజుల వ్యవధిలో 100 మంది మరణించారు. 1000 మంది గాయపడారు. నిన్న ఫ్యాక్టరీ కార్మికులు తిరిగి పనులకు హాజరయ్యారు. ధ్వంసమైన షాపులను పునర్నిర్మించుట మరమ్మతు చేస్తున్నారు.

మొన్న సమ్మె చేసిన పోలీసులు మళ్ళీ పనికి హాజరయ్యారు. పైనికదళాలు వీధుల్లో గస్తీ తిరుగుతున్నాయి. బాటి చేయబడిన వస్తువుల కోసం పోలీసులు వీధుల్లోనూ దుబ్బుపనక్కలా ఇళ్ళ సోదా చేశారు. ఈ సందర్భంగా 100 మందిని అరెస్టు చేశారు. రిపబ్లికన్లు, పెరువియన్ పెట్లు, దుస్తులు, బూట్లు పెద్ద సంఖ్యలో వ్యాపారం చేస్తున్నారు.

వేలాదిమంది తమిళోయినట్టు పుట్టిన పరార్లను అరికించేందుకు మృతుల సంఖ్య పుంద అని ప్రభుత్వం వెల్లడించింది.

బ్రిటిష్ విలేకరుల బహిష్కరణ

లిమా పరిసరాల గురించి తప్పుడు ప్రచారం సాగిస్తున్న బ్రిటిష్ జార్జ్ సంస్థ రాయబార్ విలేకరులిద్దరిని ప్రభుత్వం నిన్న బహిష్కరించింది.

లిమాలోని రాయబార్ ఆఫీసును మూసి వేయాలని మొన్న ఉత్తర్వులిచ్చారు

ఆ విలేకరు లిద్దరిని బహిష్కరించడంద్వారా లిమాలోని బ్రిటిష్ రాయబారి పెరూ ప్రభుత్వానికి చెప్పి ఒప్పించడానికి యత్నించినట్లు లండన్ వార్త.

నూతన పోలీసు అధిపతి

జనరల్ గాస్టన్ జపాటా డిలాఫ్లోర్ నూతన అధిపత్యంకింద పోలీసులు పని చేయడం ప్రారంభించారు.

గతంలోఉన్న అధిపతి రాజధాని అకోస్టాను తొలగించారని, వేతనాలను 50 డాలరు అదనంగా పెంచాలని, పోమవారం పోలీసులు సమ్మెచేశారు. తత్ఫలితంగా అల్లర్లు, బాంబులు, దహనాలకు దారితీసింది.

ఏవైన ప్రతిఘాతక శక్తులు ఈ విధ్వంసానికి పాల్పడ్డాయనీ అమెరికా గూఢచారసంస్థ సి.ఐ.ఎ. హస్తం, ఇందులో ఉందనీ చిలీ తరహా కుట్రలు పెరూలో కూడా యత్నం జరిగిందనీ ఇక్కడి పత్రికలు రాశాయి.

గుంటూరు స్త్రీల పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ ఘెరావ్

హాస్టలులో అవకతవకలపై సంజాయిషీ కోరుతూ

(విశాలాంధ్ర విలేకరి)

గుంటూరు, ఫిబ్రవరి 7

గుంటూరు స్త్రీల పాలిటెక్నిక్ కాలేజి ప్రిన్సిపాల్‌ను హాస్టల్‌లో జరుగుతున్న అవకతవకలపై సంజాయిషీ చెప్పాలిందిగా డిమాండ్ చేస్తూ నిన్న సాయంత్రం 5½ గంటలనుండి 11 గంటలవరకువిద్యార్థినులు ఘెరావ్ చేశారు.

ప్రిన్సిపాల్ హాస్టలు వార్డన్ కూడా. ప్రిన్సిపాల్ చెల్లించారని చెప్పబడుతున్న రు. 350 బిల్లు రార్డ బుక్‌లో అసలు దాన లేదు.

నెలసరి బిల్లు సుమారు రు. 60 అవుతుంటే ప్రతినెలా రు. 70, 75 వసూలు చేస్తూ కొన్నినేల రూపాయల ఎక్కువగల కంట్రోల్ వస్తువులైన బియ్యం,నూనెదారి గోధుమలు తమ యిష్టంవచ్చినవారికి ప్రిన్సిపాల్ అమ్ముకున్నారు. అమ్మగా వచ్చిన డబ్బు హాస్టల్‌కు జమ కడుకున్నదీ లేదీ తెలియదు. తమ యింటికి రోజూ కాపీ టిఫిన్ భోజనం తీసుకెళ్తారు హాస్టల్ ఎకౌంటెంటు తమ యింటోనని చెప్పుకుంటూ భోజనం మాత్రం హాస్టలోనే తినమంటారు.

అనేకరకాల అక్రమాలాచేస్తూ అ డబ్బు ఎకౌంట్‌లో చూపబడలేదు హాస

శ్రీకాకతీయ పిక్చర్స్‌వారి (వరంగల్) 'చిల్లరదేవుళ్ళు'లో ఉమాభారతి, కాంచన



"కథానాయకునికథ"లో రసవత్తరమైన సన్నివేశం.

చిత్ర సమీక్ష

యశోద కృష్ణ

వరస పురాణగాథల్లో ఎంతో విచిత్రమైన, విశిష్టమైన, విలక్షణమైన పాత్ర కృష్ణుడు. పురాణగాథ కథానాయకులు సామాన్యంగా ఎంతో ఉదాత్తంగా కనిపిస్తారు. కాని కృష్ణుడు, అంతేగాక హుందాగా, రాజకీయవేత్తగా, శృంగార శుద్ధపురిగా పాత్రచిత్రీకరిస్తారు. ఆ పాత్రకు సందర్భించిన చిత్రాలు ఎన్నో మనం. కాని కృష్ణుని వ్రతిచేష్టకు ఏదో ఒక కారణం. 'కాస ఏమోషనలా', పూర్వజన్మ బాగ్యమనో', చూపుమా, సామాన్యంగా కృష్ణలీలలలో 'మహిమ' బాలున శతపించే అశ్చర్యాలకు, అనుమానాలకు 'పురాణగాథల పూర్వాపరాల'తో కూడిన సమాధానాలిస్తూ కొత్త కొత్త అందాలతో, వెలుగులతో రంగులతో సరళమధురంగా చిత్రీకరించిన ఇదివ, నేనన్ మహిళాబాబు చిత్రం 'యశోద కృష్ణ'.

కృష్ణలీలలు బాగా తెలిసినప్పటికీ అనేక సార్లతో సింహబడే కృష్ణుని లీలలతో పాటు యశోద పూర్వాపరాలు కూడా గుర్తుగుర్తు "యశోద కృష్ణ"గా ఈ చిత్రం నిర్మించారు. అంతేగాదు. తరువాతి తన పూర్వజన్మవిశేషాన్ని చెప్పు, తనని రెండు గొట్టిన నారదుడు కూడా వ్రజాన పాత్రధారి అవు అన్నాడు. ఆ విధంగా వ్రతిపాత్రకు పూర్వజన్మ రహస్యం, తన వివాహం, పూర్వ జన్మలో యిచ్చిన శాపాన్ని చూపుతూ, వ్రతి చిత్రం నడవ్రాయికి, వ్రతి చిన్న పాత్రకు సమ్మతత, కాదిత్య కల్పనను విశేష కృషి చేశారనిపిస్తుంది. కృష్ణుడు యశోద దగ్గర పెరగడ్డాన్ని, ఎన్నిమంది మందిని పెళ్ళాడడాన్ని, అలాగే శ్రీకాలలో కాళీయ మర్దనం, రాసక్రీడలను వెనకటి (పురాణగ్రంథం ఆధారంగా) వాగ్దానాలు, యితర పాత్రలు కాన విమోచనాలు పున్నాయి. తదుపరి యశోద వక్షకూడాలా అన్నించి శ్రీనివాసునికి పెళ్ళి తన చేతుల మీదుగా జరుపుకుంటూ కృష్ణుడు యశోదను అడిగిన వరాన్ని వివరించడమే.

మొత్తంగా యశోద, కృష్ణుల మధ్య నున్న వ్రతిపాత్ర విషయాన్ని యితర పాత్రల ప్రాధాన్యత చెప్పకుండా సమర్థవంతంగా చిత్రీకరించారు.

చిత్రకథానుసారమైన పెట్టెంగులు, బాట్ డోర్ దృశ్యీకరణలు ప్రశంసించదగ పున్నాయి. పదునైన, పురాణగాథల తమ పైన వచ్చిన వాదాలతో భారుద్వాజ వంశాలను హర్షాన్నాడు. అర్థం అయినా, కాకపోయినా ఆనందించేటట్టు తన్మయ స్థాయిలో సాగిన సంభాషణల బాటికి కంఠసేగానంగారావు కాంతి కృష్ణుడు న్నాడనిపిస్తుంది. ఇక ఆపాత్రలో బాగు జీవించాడని చెప్పవక్కర లేదు. ఆపాత్రకు అతడే సాటి.

యశోదగా జమున తనదైనదే మర్చిపోయిందనిపించిన్నది. కృష్ణుడి చిలిపిచేష్టలకు పడిన చికాకు, ఎడబాటుకువడిన ఆవేదన అద్భుతంగా ప్రదర్శించింది.

వసుదేవునిగా శ్రీధర్, నందమడిగా గుమ్మడి, కృష్ణుడిగా, శ్రీనివాసుడిగా రామకృష్ణ, దేవకిగా కృష్ణకుమారి ఆ పాత్రలకు వన్నెతెచ్చారు.

చిన్నారి కృష్ణుడిగా బేబీ శ్రీదేవి చిలిపి తనంతోపాటు హుందాగా నటించి మెప్పించింది. కొంచెంసేపు కనిపించినా పద్మా వతిగా మంజుల మురిపించింది

ఎంతో వణకోరించి, ఎన్నో చిత్రవిచిత్ర విశేషాలను దొప్పించి, వ్రతి విశేషానికి ఒక అంత కారణం చూపి, శేషం విశ్వాసంమీద ఆధారపడిన పురాణగాథకు కూడా తెలుగు తెర మీద ఖ్యాతి స్థానాన్ని కల్పించగల దర్శకుడు శ్రీ సి. యస్. రావు వ్రతిభ చిత్రంలో అణువణువునా కనిపిస్తుంది

జి. కె. రాము ఫొటోగ్రఫీ, ఎన్ రాజేశ్వరరావు సంగీతం అడనవు విజువలగా వున్న ఈ చిత్రం శ్రీనగర్ బ్రహ్మాండంగా ఆకర్షించగలదు

ఇలాంటి ఇతిహాసాల నిర్మాణంలో మంచి అనుభవమున్న శ్రీ వి హెచ్ (నకాళరావు నిర్మించిన ఈ చిత్రాన్ని ఆంధ్రలో నవయుగవాడు విడుదల చేశారు.

—వీరా

దర్శక, నిర్మాతలతో ఇష్టాగోష్ఠి

యశోద కృష్ణ చిత్రం విడుదల సందర్భంగా విశాఖపట్నం చిత్ర దర్శకులు శ్రీ పి. ఎస్ రావు నిర్మాత శ్రీ (నకాళరావు, కథానాయిక శ్రీమతి జమునలతో మహిళా బోర్డర్‌లో నవయుగ పిరిన్ వారు సత్కారం (నతినిధులు యిష్టాగోష్ఠి ఏర్పాటు చేశారు.

శ్రీమతి భానుమతి రామకృష్ణ గోష్ఠికి అధ్యక్షత వహిస్తూ తాను చిత్రదర్శనానికి అవకాశంలేనందుకు చింతిస్తున్నట్లు తెలిపారు. తరువాత శ్రీ పి. ఎస్. రావు దర్శకత్వం వహిస్తే చూడడ పోలు సన్నివేశాలు అచ్చటా బాగుండే తుంటుందని, వారు అందుకు తగు సహకారం అన్నారు

చిత్రకథనాసిన శ్రీ యశు ఆ రెండాల గోపాలకృష్ణ, శ్రీమతిరామాలక్ష్మి మాట్లాడుతూ యశోద పాత్రలో జమున అత్యద్భుతంగా జీవించిందని, అక్కడ సంభాషణలు చిత్రానికి జీవం పోశాయని, పి. ఎస్. రావు దర్శకత్వ (ప్రతిభ అనుకరణపూనా అగుపిస్తుందని (ప్రశంసించారు

శ్రీమతి జమున మాట్లాడుతూ ఈ చిత్రం తన నట జీవితానికో మరో మలుపు అని, ఎంతో అత్యుతగా ఈ చిత్రం కలుగుతుందని ఎదురు చూస్తున్నానని, యశోదగా తాను పెళ్ళిలో పట్టుంతవేసు తాను జమునన్నదే మర్చిపోయానని అన్నారు.

దర్శకులు శ్రీ పి.ఎస్.రావు తమ్మిత శ్రీ అడుద్ర తంచిత్ర నిర్మాణానికి సాహిత్య పరంగా తాను చేసిన కృషిని వివరిస్తూ నిర్మాత శ్రీ (నకాళరావు నిజంగా అని నందనీయులన్నారు.

నవయుగ పిరిన్ మేనేజర్ శ్రీ కాశీగుప్తనరసయ్య స్వాగతం తో (ప్రారంభమై, వందనసమర్పణతో గోష్ఠి ముగిసింది.

"ఖైదీ పెళ్ళి" రికార్డింగు

పెహర్ అర్ట్ పిక్చర్సువారు శ్రీ ఆర్. హనుమంతరావు నిర్మాణంలో నిర్మిస్తున్న ఖైదీ పెళ్ళి చిత్ర నిర్మాణం పూర్తయి - అరుణాచలం స్టూడియోలో రికార్డింగ్‌ను శిక్షణదిసాంకేతిక, వాణిజ్యవిషయాలు సమ్మేళనంలో పెద్ద పెట్టున జరిపిస్తున్నారు సంగీత దర్శకుడు శ్రీ ఎ. ఎ. రాజ్ కూర్చిన పాటలు (శవణపేయంగానే కాదు - (ప్రతి పాట హిట్టయ్యేలా కన్పిస్తుంది.

యువకర్మాత శ్రీ పల్లారి రామారావు నిర్మిస్తున్న ఈ చిత్రంలో అందలకార అయ అలిత నాయికగా నటిస్తుంది. ఆమె కొన్ని కారణాలవల్ల రేపే తిరిగియబడే ఒక ఖైదీని వివాహం చేసుకోవడం ఆ తరువాత ఆమె కథ, చిత్రకథా ఊహించని మలుపులతో రంజుతంచిత్రంలో వివిధరసాలతో నిండి అతి త్వరలోనే ఆంధ్రప్రదేశ్ అంతటా విడుదల కానున్న ఈ చిత్రానికి శ్రీ ఏ. ఎ. రాజ్ సంగీతం, శ్రీ ఏ నీలకంఠం దర్శకులు.

"అయినవాళ్ళు" చిత్రంలో హీరో హరిబాబు అతగా పీకాలత

చిత్ర సమీక్ష

భానుమతితో మహిళల గోష్ఠి

పండంటి సంసారం విజయవంతంగా నడుస్తున్న సందర్భంగా ఆ చిత్రంలోని ప్రధాన పాత్రధారిణి శ్రీమతి భానుమతి రాకను పురస్కరించుకొని శ్రీ కుమార స్వామి పిక్చర్స్ సందిపీ ఏరిపిన్ వారు విజయవాడలో ఏరిపి ఛాంబర్ హాలులో మహిళలతో గోష్ఠి ఏర్పాటు చేశారు.

శ్రీమతి కోకా రత్నమాల గోష్ఠికి అధ్యక్షత వహించారు పెద్ద సంఖ్యలో వచ్చిన మహిళలతో శ్రీమతి భానుమతి పరిచయం, యిష్టాగోష్ఠి అనంతరం ముందుగా శ్రీ రెంటాల గోపాలకృష్ణ మాట్లాడు తూ పండంటి సంసారంలో భానుమతి పాత్ర విశిష్టతను, ఆమె నటనా చాతుర్యాన్ని వివరించారు

తర్వాత తుమ్మపాటి కుటుంబరావు మాట్లాడుతూ శ్రీమతి భానుమతి నటజీవితంలోని మరువురాని సంఘటనలను, గాయనిగా ఆమె (ప్రతిభను, నటిగా ఆమె సరిసాటిలేని ఉదహరించారు. అనంతరం శ్రీమతి జమున మాట్లాడుతూ 'పండంటి సంసారం' చిత్రము తనకుమాసే అవకాశం కలగలేదని, అందుకే శ్రీమతి భానుమతి తమ మార్గదర్శి అని అనుభవంలోనూ, టాలెంట్‌లోనూ ఇహముల (వజలోనూ ఆమెకు ఆమెసాటి అని పండంటి సంసారంలో ఆమెధరించిన పాత్రలాంటి పాత్రలు ఆమే వేయాలని అన్నారు

'వైకుంఠపాళి' చిత్రంలో రంగనాథ్, శారద

దర్శకులు శ్రీ పి. ఎస్, రావు కూడా మాట్లాడారు.

శ్రీమతి భానుమతి మాటాడుతూ (ప్రజలు చూసి ఆదరించే పాత్రలనే పోషిస్తానని, కేవలం డబ్బుకోసమో పేరుకోసమో ఏ పాత్రలపడితే ఆ పాత్ర వేయనని స్పష్టం చేశారు. శ్రీ పి. ఎస్. రావు కూడ (ప్రకారం కళాగారుల కృషులు రికార్డుచేసి, సంగీత కళాకారులకు అందజేసేందుకు (ప్రయత్నించగలనన్నారు.

ముందుగా శ్రీ కుమారస్వామి పిక్చర్స్, సందిపీ ఏరిపిన్. తరువాత శ్రీగీతానుబ్బారావు స్వాగతం చెప్పారు

చిత్ర నిర్మాత శ్రీ జె.ఎ. రామసుబ్బయ్య కూడా హాజరయ్యారు కుమారస్వామిపిక్చర్ మేనేజరు శ్రీ సుబ్బారావు వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

చిత్ర సమీక్ష

రోటి

చిన్నతనంలో దారిద్ర్యంతో (ప్రగ్గిపోతూ రోగగ్రస్తమై అవసానదశలోవున్న తల్లికోసం రొట్టె దొంగతనంచేసి జైలుకు వెళ్ళిన మంగళ్, ఒక దొంగతనముతో నాయకుని అవసరాలో పెరిగి పెద్దవాడై రొట్టె కోసంపోరాడుకొంటూ జీవితాన్ని త్యజిస్తాడు ఉర్దూకాడు తెగి ఎదిగిన సమయంలో ఆ గ్యాంగ్ హెలికాప్టర్‌లోనుంచి విడిపిస్తుంది. పోలీసు కాల్పుల నేపథ్యంలో హెలికాప్టర్ జారి మంటలతో నదిలో పడిపోతుంది

అయితే మంగళ్ అంతకుముందే విడిపోకి ఉరికాడు. రైలెక్కాడు. రైలులో ఒక యువకుడు (విజయ్‌అరోరా) ఇతనిచేత మన్న అతనుదాటాడుని రైలు ఆవరోతే అంజలి రైలుమంచి (ప్రవేశిస్తాడు.

ఒక బస్సు.అందులో మంచి మరోబస్సు మీదకు దూకి మధ్యన ఒక పోస్టలు గ్రామ (ప్రజలు కాపు జూరోకంలో పుణ్యాత్ముడైనట్లు ఒక స్త్రీ పై రాళ్లదుర్వినియోగంచేసే రక్షిస్తాడు. ఇదరు పరిహద్దున కాశ్మీర్‌లో ఒక గ్రామం చేరుకొంటాడు అక్కడ అసమాన నిధిలు కాపాడుతూ పుడుకలేని ముంతాజ్‌లాంటి పెంకి పటాన్ని కలుసుకొని ప్రేమలో పడతాడు.

పోలీసుల తరమడంతూనే లేదు గ్యాంగ్స్ నాయకుడూ వచ్చేస్తాడు. అంగడూ ఇతని ఉనికిని పసిగట్టాడు. పరిహద్దుదాటి పారిపోవడానికి నిశ్చయించుకొన్నాడు. కాని ప్రేమించిన బిడ్డ (ముంతాజ్) కూడా వెంట వచ్చింది

గ్యాంగ్ కాల్పు తుపాకి గుండు నిజంగా తగిలినగాయపడిన బిడ్డ వెళ్తుంది. పరుగు తీశాడు అది అంతిమ యాత్రగానే మిగిలింది ఆదరించిన అంద దంపతుల ఒడిలో (ప్రియురాలిని)నాకు (ప్రాణాలు విడిచాడు

నిజానికి ముంతాజ్ ఎంతో ఉత్కంగా నటిస్తే మంగళ్‌గా రాజేశ్‌ఖన్నా తన మూడో సారి ఇమేజిని నిలబెట్టుకుని, మానవలోని నిజాయితీని తిరుగుబాటు చేసే యువకుని పాత్రలో నిజమైన ఎంతో గొప్పగా నటించాడు

పోలీసుగా జగదీశ్, ఇన్‌స్పెక్టర్‌గా సుజిత్ కుమార్, గ్యాంగ్ నాయకుడుగా పంచు కపూర్, దొంగన (ప్రకుడుగా జీవన్. ఇతర పాత్రలను అద్భుతంగా పోషిస్తూ చిత్రాన్ని ఉన్నత శిఖరాలకు గొనిపోశారు.

కాశ్మీర్, మహాబ్లాన్, హిందుకుష్ మధ్య ప్రాంతాల సౌందర్యం తొణికిసలాడుతున్న నవ్విన నేపథ్యంతో కిశోర్‌కుమార్, ఆశాపారేఖ్ కూడు కైమకరిస్తాయి

శ్రీ విజయలక్ష్మి పిరిన్‌వారు విడుదల చేశారు.

చోరిచోరి

ఫిబ్రవరి 14 న విడుదల

రాధా (ప్రొడక్షన్స్ (సంజయ్, బిందు, కళ్యాణ్‌కుమార్, జగ్గయ్య, ఎస్.వి.రంగారావు, శశికళ, ఉత్తరకుమార్ నాగిరెడ్డి నటించిన కె.ఎ.కె మూవీస్‌వారి రంగుల చిత్రమిది దర్శకుడు శేషగిరి ఏ కాశీ సంగీతం శంకర్ జైకిషన్ తెలుగు ఎంటర్ ప్రైజెస్‌ద్వారా ఆంధ్రలో ఫిబ్రవరి 14 న విడుదల

పగపట్టిన మనిషి

చిన్ననాటి స్నేహాన్ని గమనించక (ప్రాణ స్నేహితునికి అపకారం చేసినవానికి ఆ స్నేహితుని కొడుకు ఎలా బుద్ధి చెప్పినది వివరించే చిత్రమిది యం జి రామతం (ప్రొడ్ అక్కి. ఆయనతో నటించిన ఈ చిత్రాన్ని ఆంధ్రలో కిరణ్ పిక్చర్స్ వారు విడుదల చేస్తున్నారు



ఏ.వి.ఎం స్టూడియోలో శ్రీ భాస్కర చిత్రవారి ద్వితీయ సాంఘిక చిత్రానికి షూటింగ్ (ప్రారంభోత్సవం జరిగిన సందర్భంలో తొలిషాట్‌లో పాల్గొన్న శ్రీ ఎన్ టి రామారావుపై అన్నపూర్ణ పిరిన్ అధినేత శ్రీ కృష్ణ ప్రసాద్ కొడుతున్న దృశ్యం

A WINDOW ON THE SOVIET UNION

Moscow NEWS — Weekly News-magazine — 1-Year 16.00, 3-Year 12.00

SOVIET UNION — Illustrated Monthly — 1-Year 8.00, 3-Year 15.00

SOVIET WOMAN — Monthly Magazine — 1-Year 6.00, 3-Year 12.00

Sputnik — Monthly Digest — 1-Year 30.00, 3-Year 80.00

Culture and LIFE — Cultural Monthly — 1-Year 8.00, 3-Year 16.00

Soviet Film — Screen Monthly — 1-Year 8.00, 3-Year 16.00

SOVIET LITERATURE — Literary Monthly — 1-Year 8.00, 3-Year 16.00

XXth CENTURY AND PEACE — Monthly — 1-Year 4.00, 3-Year 8.00

